www.vishalabharati.com
epaper:vishalabharati.com

పాలిట్రిక్స్

2023-2024

విశాల భారతి
vishalabharathi Telugu Daily
బుధవారం, 15.11.2023
హైదరాబాద్
1pm edition

పాలిట్రిక్స్

ఎర్రబెల్లి

చాప్టర్ క్లోజ్

- ప్రజలకు టోపీ పెట్టి మోసం చేస్తున్నడు..
- ప్రజాసేవ కోసమే అన్ని వదులుకొని వచ్చాం
- పాలకుర్తి నుంచి ఎర్రబెల్లిని పంపించడమే లక్ష్యం
- అవకాశం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తం
- సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లికి యశస్వినిరెడ్డి కౌంటర్

పాలకుర్తి, విశాల భారతి:

అభివృద్ధి ముసుగులో నిత్యం ప్రజలను మోసం చేస్తున్న ఎర్రబెల్లి దయాకర్ రావు చాప్టర్ క్లోజ్ అని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఝాన్సీ యశస్వినిరెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని కేసీఆర్, పాలకుర్తిని మంత్రి దయాకర్ రావు దోచుకుతింటున్నారని ఆరోపించారు. మంగళ వారం తొర్రూరులో జరిగిన బీఆర్ఎస్ ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తమ కుటుంబంపై చేసిన వ్యాఖ్యలకు యశ స్వినిరెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఎర్రబెల్లి దయాకర్ రావు లాగ ప్రజలను దోచుకోవడానికి తాము రాలేదని, ప్రజా సేవ కోసమే అమెరికాలో విలా సవంతమైన జీవితాన్ని వదులుకొని వచ్చామని స్పష్టం చేశారు. గత 30 ఏళ్లుగా కోట్ల రూపాయ లతో తమ అత్తమామలు ఝాన్సీరెడ్డి, రాజేందర్ రెడ్డిలు ఇక్కడి ప్రజలకు ఎంతో సేవ చేశారని తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు నియంత పాలనలో పాలకుర్తి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, తాము ఎక్కడికి వెళ్లినా ఇదే విషయాన్ని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నా రు. అధికార బలంతో తమ అత్త ఝాన్సీరెడ్డిని ఎన్నికల్లో పోటీ చేయకుండా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అడ్డుకున్నారని, కానీ తన విషయంలో మాత్రం ఓడిపోయారని అన్నారు.

ఒక్క ఛాన్స్ ఇవ్వండి.. అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం

అభివృద్ధి చేస్తాడని నమ్మి మంత్రి ఎర్రబెల్లికి 3 పర్యాయాలు పాలకుర్తి ప్రజలు అవకాశం కల్పిం చారని, కానీ ప్రజలను ఎర్రబెల్లి దయాకర్ రావు మోసం చేశారని యశస్వినిరెడ్డి ఆరోపించారు. ఎర్రబెల్లి పాలనలో ప్రజలు అభివృద్ధికి ఆమడదూ రంలో ఉన్నారని అన్నారు. ఎలాంటి రాజకీయ పదవులు లేకున్నా తమ కుటుంబం ఈ గడ్డకు ఎంతో సేవ చేసిందని చెప్పారు. కోట్ల రూపాయ లతో స్కూళ్లు, ఆసుపత్రులాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ప్రజలకు మరింత సేవ చేయడానికే తాము రాజకీయా ల్లోకి వచ్చామని, ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో.. మార్పు అంటే ఏంటో చేసి చూపిస్తామని తెలియజేశారు. తనను గెలిపి స్తే ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు తన జీతాన్ని కూడా ప్రజల కోసమే ఖర్చు పెడుతానని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని యశస్వినిరెడ్డి కోరారు.

'గులాబీ కారు' పై గుర్రుగా పేదలు..!

బీఆర్ఎస్ మెడకు కొత్త రేషన్ కార్డుల జారీ ఉచ్చు

- ఆరేండ్లలో 20 లక్షల నకిలీ రేషన్ కార్డులు రద్దు
- పదేండ్లుగా కొత్త కార్డు, పిల్లల పేర్ల నమోదుకు నిరీక్షణ
- ఆరోగ్య శ్రీ బీమాకు నోచుకోని లక్షల మంది పేదలు
- సుప్రీంకోర్టు ఆదేశాలను పట్టించుకోని కేసీఆర్ సర్కార్
- కేవైసీతో పేర్లను తొలగించినా.. కొత్త వారికి ఛాన్స్ ఏదీ?
- ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రతికూలమయ్యే అవకాశం

విశాల భారతి, స్టేట్‌బ్యూరో :

పేదలకు రేషన్ కార్డు ఎంత ముఖ్యమైనదో ప్రత్యే కంగా చెప్పనక్కర్లేదు. ప్రభుత్వ సంక్షేమ ఫథకాలు అందాలంటే ఈ పత్రమే చాలా కీలకం. ఆరోగ్య శ్రీ, పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లకు రేషన్ కార్డు తప్ప నిసరి. అయితే తెలంగాణలో గత పదేండ్లుగా ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయలేదు. లక్షలా ది మంది వీటి కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన బీమా అమలు కూడా రేషన్ కార్డుతో ముడిపడి ఉన్నది. హైదరాబాద్, రంగా రెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో గత నాలుగేళ్లలో ఏకంగా 3 లక్షల మంది కొత్త రేషన్ కార్డుల కోసం దర ఖాస్తు చేశారు. అయితే ప్రభుత్వం వీటి జారీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇక ఈ పదేండ్లలో కొత్తగా పెళ్లై కుటుంబం నుంచి వేరుపడిన వారు, పుట్టిన పిల్లల పేర్లను రేషన్ కార్డుల్లో చేర్పించే వారు ఇంకా లక్షల్లో ఉంటారు. వారికి ఏమైనా అయితే, అటు ఆరోగ్య శ్రీ వర్తించక.. ఆస్తులు అమ్ముకోవడమో లేదా అప్పులు చేయడమో చేయాల్సిందే.

ఘనంగా చెప్పి.. నిరాశ పరిచారు

తెలంగాణలో కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారికి రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రభుత్వం ఎప్పటినుంచో చెబుతోంది. మంత్రి కేటీఆర్, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ పలుమార్లు కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని బహిరంగంగానే చెప్పారు. దీంతో కొత్తగా రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్నవారు ఆశలు పెట్టుకున్నారు. కానీ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీని అటకెక్కించింది. చివరిగా 2018 ఎన్నికలకు ముందు రేషన్ కార్డుల కోసం ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. 9 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. 2021 వరకు పలు విడతల్లో 3.11 లక్షల మందికి కార్డులను జారీ చేసింది. ఆ తర్వాత నుంచి కొత్త కార్డుల జారీని అర్ధాంతరంగా కేసీఆర్ ప్రభుత్వం నిలిపివేసింది.

ఆరోగ్యశ్రీ కూడా దూరం

తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులున్నాయి. గత ఆరేళ్లలో ప్రభుత్వం 20 లక్షల నకిలీ రేషన్ కార్డులను గుర్తించి రద్దు చేసినట్లు సమాచారం. అయితే లబ్ధిదా రుల ఫిర్యాదుతో వీటిలో 2 లక్షల కార్డులను పునరుద్ధ రించింది. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని గతంలో సుప్రీంకోర్టు కూడా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. కానీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. అయితే ఇటీవల రాష్ట్రంలో బోగస్ రేషన్ కార్డుల ఏరివేతకు ప్రభుత్వం గత నెలలలోనే కేవైసీ ప్ర క్రియ చేపట్టింది. మరణించినా కుటుంబసభ్యుల పేర్లు తీసినా.. కొత్త వారి పేర్లను ఎక్కించలేదు. రేషన్ కార్డు నంబర్‌ను, ఆధార్ సంఖ్యతో అనుసంధానించి అసలైన లబ్ధిదారులను గుర్తిస్తోంది. ఈ క్రమంలో కనీసం ఉన్న వాటిల్లోనైనా కొత్త కుటుంబ సభ్యులు పేర్లను చేర్చి ఉంటే పరిస్థితి ఇంత తీవ్రంగా ఉండేది కాదని సివిల్ సప్లై అధికారులే చెబుతున్నారు. దీనిపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. ఇది బీఆర్ఎస్ ఎన్నికల విజయంపై ప్రభావం చూపుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

బియ్యానికే పరిమితం

ప్రస్తుతం రాష్ట్రంలో 90.14 లక్షల ఆహార భద్రత కార్డులు ఉన్నాయి. మొత్తం లబ్ధిదారులు దాదాపు 2 కోట్ల మంది ఉన్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం కింద 48.86 లక్షల కార్డులు ఉండగా.. అంత్యోదయ అన్నయోజన పథకం కింద 5.52 లక్షల కార్డులు ఉన్నాయి. ఇక రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి సబ్సిడీ కల్పిస్తూ ఇచ్చిన కార్డులు 35.66 లక్షలు ఉన్నాయి. ఇక వీటిల్లో 5,211 కార్డులు అన్నపూర్ణ పథకం క్రింద ఉన్నాయి. అన్నపూర్ణ పథకం కింద కార్డు కలిగినవారికి 10 కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నారు. ఇక మిగతా రేషన్ కార్డులు ఉన్నవారికి ప్రతీనెలా 6 కిలోల బియ్యాన్ని రూపాయి చొప్పున అందజేస్తున్నారు. ఇక పప్పులు, గోధుమలు, చక్కెర, నూనె లాంటి ఇతర నిత్యావసరాలను ఎప్పుడో నిలివివేశారు. విడుదలయ్యే ఆ కొద్ది కోటా కూడా డీలర్లు కమీషన్లకు అమ్ముకుంటున్నారు. బియ్యం ఇయ్యగానే అన్ని వస్తువులు ఇచ్చేసినట్లు రికార్డుల్లో నమోదు చేసుకొని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారు. పాపం వారేమీ చేస్తారు. వారికి ప్రభుత్వం నుంచి వచ్చేది అత్తెసరు కమీషన్లు కావడంతో బతికేందుకు అదో మార్గంగా వారికి కనిపిస్తుంది.

ఓరుగల్లు సమరంలో సారథులు..

- పరస్పర విమర్శలతో హీటెక్కిన రాజకీయం
- ఓరుగల్లు అధ్యక్షుల్లో ఎవరి బలమెంత? బలగమెంత?
- పశ్చిమంలో పాగా వేసే నాయకుడు ఎవరు?

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

పోరాటాల పురిటగడ్డ ఓరుగల్లు గడ్డపై ఆసక్తిక రమైన పోటీ నెలకొంది. సహజంగా ఎన్నికలు వచ్చాయంటే చాలు ప్రధాన రాజకీయ పార్టీలలో అభ్యర్థులు బరిలో ఉంటారు. వారికి పార్టీ అధ్య క్షులు వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ గెలుపు కోసం సారథ్యం వహిస్తుంటారు. అన్ని తానై జిల్లా అధ్య క్షులు ఆ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శ్రమిస్తుంటా రు.. కానీ వరంగల్ జిల్లాలో రాజకీయాలు కాస్త డిఫెరెంట్. పశ్చిమ నియోజకవర్గంలో మాత్రం విచిత్ర పోటీ నెలకొంది. ఈ నియోజకవర్గంలో అధికార పార్టీ బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మూడు ప్రధాన రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షు లే సమరంలోకి దిగారు.సహజంగా ఎన్నికలు వచ్చాయంటే చాలు ప్రధాన రాజకీయ పార్టీల లో అభ్యర్థులు బరిలో ఉంటారు. వారికి పార్టీ అధ్యక్షులు వెన్నుతట్టి ప్రోత్సహిస్తు గెలుపు కోసం సారథ్యం వహిస్తుంటారు. అన్ని తానై జిల్లా అధ్య క్షులు ఆ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శ్రమిస్తుంటా రు.. కానీ వరంగల్ జిల్లాలో రాజకీయాలు కాస్త డిఫెరెంట్. పశ్చిమ నియోజకవర్గంలో మాత్రం విచిత్ర పోటీ నెలకొంది. ఈ నియోజకవర్గంలో అధికార పార్టీ బీఆర్ఎస్, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ మూడు ప్రధాన రాజకీయ పార్టీల జిల్లా అధ్యక్షులే సమరంలోకి దిగారు. యాదృచ్ఛి కంగా జరిగిందా..? లేక పక్కాగా లెక్కలు చూసి టిక్కెట్లు కట్టబెట్టారో తెలియదు కానీ, మూడు ప్రధాన రాజకీయ పార్టీలు ముగ్గురు జిల్లా పార్టీ అధ్యక్షులనే బరిలోకి దింపారు.. దీంతో పోటీ రసవత్తరంగా మారింది..

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ దాస్య వినయ్ భాస్కర్ మరోసారి బరిలోకి దిగారు. ఇప్పటికే నాలుగు పర్యాయాలు గెలిచిన ఆయన ఐదవ సారి గెలుపు కోసం కసరత్తు చే స్తున్నారు. వినూత్న కార్యక్రమాలతో ప్రచారం నిర్వహిస్తూ జనం దృష్టి ఆకట్టుకునే ప్రయత్నా లు చేస్తున్నారు.. తాను చేసిన అభివృద్ధే తనను గెలిపిస్తుందనే విశ్వాసంతో ఉన్నారు ఆయన.

కాంగ్రెస్ నుండి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డిని ఆ పార్టీ అధిష్టానం బరిలోకి దింపింది. 35 ఏళ్ల నుండి కాంగ్రెస్ పా లోనే పనిచేస్తున్న నాయిని రాజేందర్ రెడ్డికి మొట్ట మొదటిసారి పార్టీ బీఫామ్ దక్కింది. ఖచ్చి తంగా గెలుస్తాననే కాన్ఫిడెన్స్ ఉన్నారు ఆయన. ఇక బీజేపీ నుండి జిల్లా పార్టీ అధ్యక్షురాలు రావు పద్మా అమరేందర్ రెడ్డికి పార్టీ అధిష్టానం టిక్కెట్ కట్ట బెట్టింది. గత పదేళ్ల నుండి నగరంలో పట్టు సాధించిన రావు పద్మా అమరేందర్ రెడ్డి ఈసారి గెలుపు నాదే అనే విశ్వాసం తో ఉన్నారు.

ముగ్గురు జిల్లా సారదుల మధ్య పోటీ జనంలో చర్చగా మారింది. ఎవరి వారు ప్రచారంలో హోరెత్తిస్తున్నారు. నేరుగా కార్యకర్తలతో సత్సంబంధాలు ఉండటంతో జనంలోకి దూ సుకుపోతున్నారు. అయితే, విజ్ఞాన వంతులైన వరంగల్ పశ్చిమ ఓటర్లు ఎవరిని ఆశీర్వదిస్తారో వేచి చూడాలి..!

కారు స్పీడుకు 'బండి' బ్రేకులు!

- కూకట్ పల్లిలో వేడెక్కిన రాజకీయాలు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోటీ
- బండి రమేశ్ కు పెరుగుతున్న మద్దతు
- మాధవరం కృష్ణారావు పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి
- జనసేన చీల్చే ఓట్లపైనే గెలుపోటములు ఆధారం
- కూకట్ పల్లి కింగ్ 'బండి రమేశ్' అని విశ్లేషకుల అంచనా..

సమస్యలకు నిలయం

గత పదేళ్లుగా ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ కూకట్‌పల్లి అసెంబ్లీ సెగ్మెంట్‌లోనూ ఎన్నో సమస్యలున్నాయి. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, వివేకానందనగర్ డివిజన్లను మినహాయిస్తే.. మిగిలిన డివిజన్లలో సమస్యలు అధికంగా ఉన్నాయి.ముఖ్యంగా చిన్న చిన్న బస్తీలు.. ఇరుకు సందులు... అస్తవ్యస్తమైన డ్రైనేజీలు.. ఫతేనగర్, బోయిన్పల్లి, మూసాపేట వంటి డివిజన్లలో చాలా ప్రాంతాల్లో కనిపిస్తాయి. ఇక ట్రాఫిక్ చిక్కులు చెప్పాల్సిన పనిలేదు. మూసాపేట బ్రిడ్జి దగ్గర ట్రాఫిక్ సమస్య ఎన్నో ఏళ్లుగా ఉన్నదే. బాలానగర్ జంక్షన్‌లో ట్రాఫిక్ ఎక్కువగా ఉండేది. అయితే ఇప్పుడు అక్కడ ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఇంకా నిర్మాణ దశలోనే ఉండటంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ఇవన్నీ సిట్టింగ్ ఎమ్మెల్యే మాధవరంకు ప్రతికూల అంశాలు.ఓటింగ్ పై ప్రభావం చూపే అవకాశం ఉంది.

విశాల భారతి, స్టేట్‌బ్యూరో:

తెలంగాణలో శాసనసభ ఎన్నికల సందడి మొదలైంది. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం నవంబర్ 30న పోలింగ్ అంటూ షెడ్యూల్ విడుదల చేయడంతో రాజకీయం వేడెక్కింది. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీల న్నీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. హైదరాబాద్ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూకట్ పల్లిని కీలకమైన నియోజకవర్గం అని అంటారు. సెటిలర్స్ అత్యధికంగా ఉండే నియోజకవర్గంగా కూడా కూకట్ పల్లి కీలకం అని అంటారు. 2009 ఎన్నికలకు ముందు ఏర్పడిన ఈ నియోజకవర్గానికి ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మె ల్యే మాధవరం కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

మాధవరం హ్యాట్రిక్ ఆశలకు 'బండి' గండి

ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య పోటీ ఉండగా.. బీజేపీతో పొత్తులో భాగంగా జనసేన పార్టీ ఇక్కడినుంచి రేసులో ఉంది. ఈ నియోజకవర్గం ఏర్ప డిన తర్వాత 2009 ఎన్నికల్లో ఇక్కడ లోక్ సత్తా పార్టీ నుంచి జయప్రకాష్ నారాయణ విజయం సాధించగా, 2014లో టీడీపీ నుంచి పోటీ చేసిన మాదవరం కృష్ణా రావు... సమీప బీఆరెస్స్ ఆభ్యర్థి గొట్టిముక్కల పద్మారా వుపై గెలిచారు. అనంతరం కృష్ణారావు బీఆరెస్స్ (టీఆ రెస్స్) లో చేరిపోయారు. ఇదే సమయంలో 2018లో తెరాస నుంచి పోటీ చేసిన కృష్ణారావు... టీడీపీ అభ్యర్థి నందమూరి సుహాసినిపై విజయం సాధించారు. ఈ నేపథ్యంలో హ్యాట్రిక్ కొట్టాలని కృష్ణారావు ప్రయతిస్తు న్న సమయంలో... ఆయనకు కాంగ్రెస్ తరఫున బండి రమేష్‌ను బరిలో నిలిపి అతని ఆశలను వమ్ముచేసింది.

ఇదే సమయంలో బీఆర్ఎస్ లో ఇంటర్నల్ గా ఉన్న అసంతృప్తులు సిట్టింగ్ ఎమ్మెల్యేకు షాక్ ఇచ్చేందుకు రెడీగా ఉన్నారు. రెండు దఫాలు ఎమ్మెల్యేగా ఉన్నా ఇంకా సమస్యలు పరిష్కారం కాలేదని స్థానికులు ఆయనపై గుర్రుగా ఉన్నారు.

కారు స్పీడుకు బ్రేకులు

కూకట్ పల్లి నియోజకవర్గంలో కారు పార్టీ స్పీడును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తగ్గించడం ఖాయమని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ప్రచారం లో దూసుకుపోతున్న బండి.. నియోజకవర్గంలో ఒక ప్రణాళిక ప్రకారం.. పాదయాత్ర, ఎన్నికల ప్రచారం ని ర్వహిస్తూ స్థానిక నాయకుల సలహాలను తీసుకుంటూ వారిని కలుపుకొని పోతున్నారు. రాజకీయ సమీకర ణాలు, సీమాంధ్ర ప్రాంత ప్రాంతానికి చెందిన వారి ఓట్లు కీలకం కావడం, వారిలో ఆయనకు మంచి పేరు ఉండటం కాంగ్రెస్ అభ్యర్థికి కలిసివచ్చే అంశం. కమ్మ సామాజిక వర్గం కావడం, పైగా పక్కనే ఉన్న శేరిలిం గంపల్లి కి చెందిన బండి రమేష్ ఈసారి ఎలాగైనా కూకట్ పల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కదు లుతున్నారు. నియోజకవర్గం పరిధిలో గత రెండు దశా బ్దాలుగా పనిచేసిన అనుభవం ఆయనకు కలిసివచ్చే అవకాశం ఉంది.

గెలుపుపై కాంగ్రెస్ ధీమా

కాంగ్రెస్ సీనియర్ నాయకులను కూడా బండి రమేష్ తోపాటు నడువడం, ప్రచారంలో ప్రజలు నుంచి వస్తున్న స్పందన గెలుపుపై ధీమాను పెంచుతుందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా రా ష్ట్రంలో కాంగ్రెస్ రావడం అత్యవసరమని, సమస్యలను ప్రస్తావిస్తూ.. అదే సమయంలో కాంగ్రెస్ 6 గ్యారంటీ లను ప్రజలకు వివరిస్తూ ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు గిఫ్ట్ ఇవ్వాలని కోరుతున్నారు. బండి ప్రచారానికి ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఎక్కడి వెళ్లినా జనం నిరాజనాలు పడుతున్నారు. ఐటీ ఉద్యోగులు ఎక్కువగా ఉండే ప్రాంతం.. సీమాంధ్రుల నగానే గుర్తొంచే చోటు.. రాజకీయంగా... ఎప్పుడూ హాట్ ఫేవరేటే. అదే కూకట్‌పల్లి. గత ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడిన కూకట్‌పల్లిలో ఈ సారి కాంగ్రెస్ హవా నడుస్తుండటం గమనార్హం.

సీమాంధ్రప్రజల ఓట్లే కీలకం

కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఎనిమిది డివిజన్‌లు కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాలా జీనగర్, మూసాపేట, బాలానగర్, ఫతే నగర్, బోయి న్‌పల్లి,అల్లాపూర్ లలో సిట్టింగ్ ఎమ్మెల్యేపై వ్యతిరేకత ఉంది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. గతంలో టీడీపీ నేత అయిన మాధవరంకి మద్దతుగా నిలిచిన టీడీపీ అభిమాను లు, ఈసారి జనసేనకు మద్దతుగా నిలిచే అవకాశం ఉంది. దీంతో సహజంగానే కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించడం తేలిక అవుతుంది. బీజేపీ అసంతృప్త నేలు ఆ పార్టీ అధిష్టానంపై తిరుగుబావుటా ఎగురవేశారు. కొందరు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బండి రమేష్ విజ యానికి కృషి చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే టీఆ ర్ఎస్‌తో సాగిన సీమాంధ్రప్రజలు ఈ సారి భిన్నమైన తీర్పు ఇస్తారని కాంగ్రెస్ బలంగా చెబుతున్నారు.

3.62 లక్షల మంది ఓటర్లు

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా లోని శాసనసభ నియోజ కవర్గాలలో కూకట్‌పల్లి శాసనసభ నియోజకవర్గం ఒకటి. ఈ నియోజకవర్గం పరిధిలోకి బాలానగర్ మండలం (పాక్షికం), హైదరాబాదు కార్పోరేషన్‌లోని కొన్ని భాగాలు, కూకట్‌పల్లి పురపాలక సంఘంలోని కొన్ని ప్రాంతాలు, ఉప్పల్ పురపాలక సంఘం, కాప్రా పురపాలక సంఘం ప్రాంతాలు వస్తాయి. ఆగస్టు 2008 సవరణ జాబితా ప్రకారము 3,62,057 మంది ఓటర్లు ఉన్నారు. 2018 ఎన్నికల్లో మాధవరం కృష్ణారావు(బీఆర్ఎస్) 111,612 ఓట్లు (52.3%), నందమూరి వెంకట సుహాసిని 70,563(33.1%) ఓట్ షేర్ సాధించారు.